వేర్వేరు రోడ్డు ప్రమాదాల్లో ఇద్దరి మృతి

శంషాబాద్ రూరల్, ఆగస్టు 12: రెండు వేర్వేరు రోడ్డు ప్రమాదాల్లో ఇద్దరు మృతి చెందారు. ఈ ప్రమాదాలు శంషాబాద్ ఆర్‌జీఐఏ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగాయి. ఇన్‌స్పెక్టర్ బాల రాజు కథనం ప్రకారం.. హైదరాబాద్– బెంగ ళూరు జాతీయ రహదారి సాతంరాయి వద్ద ఓ ప్రైవేటు స్కూల్ బస్సు.. రోడ్డు దాటుతున్న గుర్తు తెలియని ఓ వ్యక్తిని ఢీకొట్టింది. అతడు పైకిఎగిరి పడి ఘటనా స్థలంలోనే మృతి చెందాడు. స్కూల్ బస్సు డ్రైవర్‌ను ఆర్‌జీఐఏ పోలీసులు అదుపు లోకి తీసుకొని స్టేషన్‌కు తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

మరో ఘటనలో..

బైకు అదుపుతప్పి స్తంభానికి ఢీకొన్న ఘటనలో ఒకరు మృతి చెందగా.. మరొకరు గాయపడ్డారు. ఈ ఘటన సోమవారం జరిగింది. ఇన్‌స్పెక్టర్ కథనం ప్రకారం.. హైదరాబాద్‌కు చెందిన ఇద్దరు పెయింటింగ్ పనుల కోసం బైక్‌పై ఔటర్ రింగ్ రోడ్డు సర్వీస్ రోడ్డు నుంచి శంషాబాద్ వైపు వెళ్తు న్నారు. చెన్నమ్మ హోటల్ సమీపంలోకి రాగానే బైకు అదుపుతప్పి పక్కనే ఉన్న ఇనుప స్తంభానికి ఢీకొనడంతో కురుమూర్తి (48) మృతి చెందగా, మరో వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఇన్‌స్పెక్టర్ తెలిపారు.

మృతికి కారణమైన నిందితులకు ఐదేండ్ల జైలు

రంగారెడ్డి జిల్లా కోర్టులు, ఆగస్టు 12 (నమస్తే తెలంగాణ): తమ చెల్లెలు పెండ్లి కాకపోవడానికి ఓ వ్యక్తి కారణమనే అనుమానంతో అతడిని చిత కబాది హత్య చేసిన నిందితులు గురువని మల్లేశం (40), శంకర్(44), రాములు (52), శివకుమార్(27)కు ఐదేండ్ల జైలు శిక్ష, రూ.2,000 జరిమానా విధిస్తూ రంగారెడ్డి 5వ అదనపు జిల్లా న్యాయమూర్తి డి.మాధవీ కృష్ణ తీర్పునిచ్చారు. అదనపు పీపీ చామల వినత కథనం ప్రకారం.. బాలాపూర్‌కు చెందిన మల్లేశం చెల్లెలును అదే ప్రాంతానికి చెందిన సునీల్ అస భ్యంగా ప్రవర్తించి, వేధించడంతో సునీల్‌పై పహ డీషరీఫ్ పోలీసులు కేసు నమోదు చేశారు. అనం తరం మల్లేశం చెల్లికి ఎన్నో పెండ్లి సంబంధాలు చూసినా కుదరడంలేదు. ఇందుకు సునీల్ కారణ మని భావించారు. అతడిపై కక్ష పెంచుకున్న నిందితులు 2017, జూన్ 18న సునీల్‌ను బల వంతగా విద్యుత్ స్తంభానికి కట్టేసి కొట్టడంతో గాయాలతో చికిత్స పొందుతూ మృతి చెందాడు. ఈ ఘటనపై మృతుడి భార్య ఫిర్యాదు మేరకు బాలాపూర్ పోలీసులు కేసు నమోదు చేసి, నిందితులను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తర లించారు. పోలీసులు దర్యాప్తు పూర్తిచేసి కోర్టులో చార్జిషీట్ దాఖలు చేయగా.. సాక్ష్యాధారాలను పరిశీలించిన న్యాయస్థానం నిందితులకు శిక్ష విధిస్తూ తీర్పునిచ్చింది.

విద్యుత్ షాక్‌తో యువతి మృతి

మన్సూరాబాద్, ఆగస్టు 12: విద్యుత్ షాక్‌కు గురైన ఓ యువతి మృతి చెందింది. రెండు రోజుల కిందట ఎల్బీనగర్ పీఎస్ పరిధిలో జరిగిన ఈ ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. పోలీసుల కథనం ప్రకారం.. జగిత్యాలకు చెందిన చిలముల కృష్ణ కూతురు అరుణ (23) ప్రస్తుతం ఎల్బీనగర్ లోని ఓ లేడీస్ హాస్టల్‌లో ఉంటున్నది. ఎల్బీనగర్‌లోని ఫ్లై డిస్టినేషన్ కన్సల్టేషన్ సెంటర్‌లో కంప్యూటర్ ఆపరేటర్‌గా పనిచేస్తున్నది. గూగుల్ మ్యాప్‌కు చెందిన కొందరు వ్యక్తులు ఈ నెల 10న ఎల్బీనగర్ లోని ఫ్లై డిస్టినేషన్ కన్సల్టేషన్ కార్యాలయం ముందు ఉన్న బాల్కనీలో ఫ్లెక్సీని ఏర్పాటు చేస్తున్నారు. అరుణ వారికి సహాయం చేస్తుండగా.. ఫ్లెక్సీ కరెంటు తీగలకు తగలడంతో ఆమె విద్యుత్ షాక్‌కు గురైంది. ఆమెను వెంటనే ఎల్బీనగర్‌లోని కామినేని దవాఖానకు తరలించారు. అరుణను పరీక్షించిన వైద్యులు అప్పటికే మృతి చెందినట్లు తెలిపారు. మృతురాలి కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎల్బీనగర్ పోలీసులు కేసు నమోదు చేశారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా దవా ఖానకు తరలించారు.

అంతర్రాష్ట్ర డ్రగ్ స్మగ్లర్ల అరెస్ట్

రూ.14 కోట్ల విలువజేసే

13.5 కిలోల హాష్ ఆయిల్ స్వాధీనం

వివరాలు వెల్లడించిన రాచకొండ సీపీ సుధీర్‌బాబు

వివరాలు వెల్లడిస్తున్న సీపీ సుధీర్‌బాబు

సిటీబ్యూరో, ఆగస్టు 12 (నమస్తే తెలంగాణ): ఏపీ నుంచి హైద రాబాద్ మీదుగా బెంగళూరుకు భారీ ఎత్తున హాష్ ఆయిల్ (గం జాయి నూనె)ను స్మగ్లింగ్ చేస్తున్న ఇద్దరు సోదరులను ఎల్బీనగర్ ఎస్‌ఓటీ, హయత్‌నగర్ పోలీసులు కలిసి పట్టుకున్నారు. నిందితుల నుంచి 13.5 కిలోల హాష్ ఆయిల్‌ను స్వాధీనం చేసుకున్నారు. సోమవారం కమిషనరేట్ కార్యాలయం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రాచకొండ పోలీస్ కమిషనర్ సుధీర్‌బాబు వివరాలను వెల్లడిం చారు. విశాఖపట్టణానికి చెందిన వంచురాబ్బ కొండబాబు, వంచురాబ్బ బాల కృష్ణ వరుసకు సోదరులు. ఇద్దరూ వ్యవసాయం చేస్తున్నారు. అయితే, వ్యవ సాయం ద్వారా వచ్చే ఆదాయం సరిపోకపోవడంతో అడ్డదారిలో డబ్బు సంపా దించేందుకు స్కెచ్ వేశారు. ఏపీ, ఒడిశాలో తక్కువ ధరకు గంజాయి కొనుగోలు చేసి.. దానిని బెంగళూరు, హైదరాబాద్ వంటి నగరాలకు సరఫరా చేయాలని నిర్ణయించుకున్నారు. వీరికి అన్నవరం, అల్లూరి సీతారామరాజు జిల్లాలో ఇద్దరి స్నేహితులు ఉన్నారు. వారితో కలిసి డ్రగ్ స్మగ్లింగ్ చేయాలని నిర్ణయించుకు న్నారు. గతంలో బాలకృష్ణపై వైజాగ్‌లో ఎన్డీపీఎస్ యాక్టు కింద కేసు నమోదైంది. ఇదిలా ఉండగా.. బెంగళూరులో హాష్ ఆయిల్‌కు మంచి గిరాకీ ఉన్నదని గుర్తిం చిన నిందితులు.. అక్కడ నుంచే ఈ దందా చేయాలని నిర్ణయించుకున్నారు. ఇటీ వల బెంగళూరు నుంచి 14 కిలోల హాష్ ఆయిల్ కావాలంటూ ఒక ఆర్డర్ కూడా వచ్చింది. నిందితుల గ్రామానికి సమీపంలోనే హాష్ ఆయిల్ కొనుగోలు చేశారు. ఆ ఆయిల్‌ను ఓఆర్ఆర్ వద్దకు తెచ్చి.. బెంగళూరు పార్టీకి అప్పగించాలని నిర్ణ యించుకున్నారు. ఇందులో భాగంగా 11న హైదరాబాద్‌కు వచ్చి.. ఓఆర్ఆర్ సమీపంలోని పెద్ద అంబర్‌పేట వద్ద ఉన్న ఓ హోటల్ వద్ద రిసీవర్ల కోసం ఇద్దరు ఎదురు చూస్తూ.. పోలీసులకు పట్టుబడ్డారు. వీరి వద్ద నుంచి 13.5 కిలోల హాష్ ఆయిల్, రూ. 2,000 నగదు, రెండు మొబైల్ ఫోన్లు, ప్యాకింగ్ చేసేందుకు సిద్ధంగా ఉన్న ఒక కిలో ప్లాస్టిక్ కవర్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ సమావేశంలో ఎస్‌ఓటీ డీసీపీ మురళీధర్ పాల్గొన్నారు.

నగల దుకాణం దొంగలు దొరికారు

వివరాలు వెల్లడించిన డీసీపీ కోటిరెడ్డి

స్వాధీనం చేసుకున్న సొత్తును మీడియాకు చూపిస్తున్న పోలీసు అధికారులు

శామీర్‌పేట, ఆగస్టు 12 : చాలీచాలని జీతాలతో విసిగిపోయిన డ్రైవర్లు.. అడ్డదా రుల్లో అందలం ఎక్కాలనుకున్నారు. అధిక సంపాదనే లక్ష్యంగా రెక్కీలు నిర్వ హించి.. దొంగతనాలే మార్గంగా ఎంచుకున్నారు. బంగారు, వెండి ఆభరణాలు అపహరించినా కోటీశ్వర్లు కాలేకపోగా.. కటకటాల పాలయ్యారు. ఈ ఘటన శామీ ర్‌పేట పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. సోమవారం నిర్వహించిన సమా వేశంలో డీసీపీ కోటిరెడ్డి వివరాలు తెలిపారు. రాజస్థాన్‌కు చెందిన హనుమాత్‌సింగ్, శంకర్, శంకర్‌సింగ్, జలంసింగ్ బతుకు దెరువు కోసం హైదరాబాద్‌కు వచ్చారు. శంకర్, శంకర్ సింగ్ కొంపల్లి ఏరియాలో డ్రైవర్లుగా పనిచేస్తూ.. బంగారం దుకా ణాలపై రెక్కీ నిర్వహించారు. నగల దుకాణాల్లో దోపిడీ చేసేందుకు హనుమాత్ సింగ్, జలంసింగ్‌తో కలిసి ముఠాగా ఏర్పడ్డారు. తూంకుంట రాజీవ్ రహదారిపై ఉన్న కృష్ణ నగల దుకాణంలో చోరీ చేసేందుకు స్కెచ్ వేశారు. తొలుత గజ్వేల్‌లో ఒక బైక్ చోరీ చేశారు. రెండు రోజుల తర్వాత (ఈనెల 6న) అర్ధరాత్రి బైక్‌పై తూంకుంటకు చేరుకున్న ముఠా సభ్యులు నగల దుకాణం షటర్‌లోకి దూరి బంగారం, వెండి ఆభరణాలను అపహరించుకుని పారిపోయారు. బాధితుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ కేసును ఛాలెంజ్‌గా తీసు కున్న శామీర్‌పేట, సీసీఎస్ మేడ్చల్, సీసీఎస్ బాలానగర్, డీఐ పేట్‌బషీరాబాద్, డీఐ అల్వాల్ పోలీసులు కలిసి బృందాలుగా ఏర్పడ్డారు. దాదాపు 300 లకు పైగా సీసీ కెమెరాలను పరిశీలించగా.. ముఠా సభ్యుల ఆచూకీ లభించింది. దీంతో ఈ ముఠా సభ్యులైన శంకర్‌సింగ్, జలంసింగ్‌ను అదుపులోకి తీసుకున్నారు. మరో ఇద్దరు నిందితులు హనుమాత్‌సింగ్, శంకర్ పరారీలో ఉన్నారు. పట్టుబడిన వారి నుంచి 11.5 తులాల బంగారం, 46 కిలోల వెండి ఆభరణాలు, ఒక పల్సర్ బైక్, రెండు సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. ఈ సమావేశంలో ఏసీపీలు రాములు, కళింగరావు, శామీర్‌పేట ఇన్‌స్పెక్టర్ శ్రీనాథ్, డీఐ నర్సింహరాజు, రాజేందర్, నర్సిం హరాజు, ఎస్ఐ మునీందర్, వెంకట్, రాజు తదితరులు పాల్గొన్నారు.

వరుస దొంగతనాలకు పాల్పడుతున్న నేరస్తుడి అరెస్టు

వనస్థలిపురం, ఆగస్టు 12: నగరంలోని పలు ప్రాంతాల్లో వరుస దొంగతనాలకు పాల్పడుతున్న ఓ వ్యక్తిని వనస్థలిపురం పోలీసులు అరెస్టు చేసి, రిమాండ్‌కు తరలించారు. పోలీసుల కథనం ప్రకారం.. సరూర్‌నగర్ నివాసి ఎదునూరి అనిల్‌కుమార్(37) బౌన్సర్‌గా పని చేస్తున్నాడు. అవసరాలకు డబ్బులు సరిపోకపోవ డంతో దొంగతనాల బాటపట్టాడు. ఈ నెల 6న అర్ధరాత్రి ఎన్జీవోస్ కాలనీలోని ఓ టైలర్ షాపు తాళం పగులగొట్టి అందులోకి చొరబ డ్డాడు. అందులోని మిషిన్లు, సామగ్రిని దొంగిలించాడు. బాధితుల ఫిర్యాదుతో కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేప ట్టారు. సోమవారం నిందితుడిని అదుపులోకి తీసుకుని విచారిం చారు. వనస్థలిపురం పీఎస్ పరిధిలో 3 చోరీలు, తిరుమలగిరి, చైత న్యపురి, జగద్గిరిగుట్ట పోలీస్ స్టేషన్ల పరిధిలో ఒక్కో చోరీ చేసినట్లు నిందితుడు ఒప్పుకున్నాడు.

15 రోజుల సస్పెన్షన్‌కు తెర

వీసా గడువు ముగియడంతో ఖతర్ జైలులో నగరవాసి

సిటీబ్యూరో, ఆగస్టు 12 (నమస్తే తెలంగాణ): హైదరాబాద్‌కు చెందిన ఒక వ్యక్తి ఖతర్‌కు వెళ్లి 15 రోజులుగా అదృశ్యమయ్యాడు. చివరకు అతడు స్థానిక జైల్లో ఉన్నట్లు గుర్తించారు. హైదరాబాద్‌కు చెందిన మహ్మద్ రెండేండ్ల కిందట ఖతర్‌కు వెళ్లాడు. అక్కడ సీసీ టీవీ టెక్నీషియన్‌గా పని చేస్తున్నాడు. జూలై 31వ తేదీ వరకు హైద రాబాద్‌లో ఉంటున్న కుటుంబ సభ్యులతో ఫోన్‌లో మాట్లాడాడు. ఆ తర్వాత కుటుంబ సభ్యులకు ఫోన్ చేయలేదు. దీంతో కుటుంబ సభ్యులు ఆందోళనకు గురయ్యారు. చివరి సారిగా జూలై 31న అతడు తన తల్లితో ఫోన్ మాట్లాడుతూ.. 'అమ్మీ నాకు పోలీ స్‌స్టేషన్ నుంచి కాల్ వస్తుంది..' అని చెప్పాడు. వీసా గడువు ముగుస్తుండటంతో పోలీసులు పిలుస్తున్నారని భావించారు. ఖత ర్‌లో ఉన్న బంధువుల ద్వారా ఆరా తీయగా.. అతడు దోహాలోని జైలులో ఉన్నాడని, అతడి వీసా గడువు ముగిసిన తర్వాత కూడా అక్కడే ఉండటంతో అరెస్టయ్యాడని తెలిసింది.

ఆటో పల్టీ.. పాదచారుడు మృతి

శేరిలింగంపల్లి, ఆగస్టు 12: వాటర్ క్యాన్ లోడ్‌తో వెళ్తున్న ఓ ఆటోట్రాలీ పల్టీ కొట్టింది. ఈ ప్రమాదంలో ఓ పాదచారి మృతి చెందాడు. రాయదుర్గం ఎస్ఐ శ్రీనివాస్ కథనం ప్రకారం.. హఫీ జ్‌పేటకు చెందిన సోఫియా వాటర్ డిస్ట్రిబ్యూటర్ రమేశ్ వద్ద బీహా ర్‌కు చెందిన ఆదిల్ ఆటో డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. సోమవారం అతడు ఆటోలో వాటర్ క్యాన్‌లను తీసుకొని నాలెడ్జి సిటీ మైహోమ్ నుంచి ప్రధాన రహదారి వైపు వేగంగా వెళ్తున్నాడు. ఆటో వేగంగా ఉండటంతో ఆటో పల్టీ కొట్టి.. నడుచుకుంటూ వెళ్తున్న ముఖేశ్‌కుమార్(32)ను ఢీకొట్టింది. తీవ్రగాయాలతో అతడు అక్కడికక్కడే మృతి చెందాడు. ప్రమాదానికి కారణమైన ఆదిల్ పరారీలో ఉన్నాడు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

HDFC BANK We understand your world **HDFC బ్యాంక్ లిమిటెడ్** **డిమాండ్ నోటీస్**

హెడ్ ఆఫీస్: HDFC బ్యాంక్ హౌస్, సేనాపతి బపట్ మార్గ్, లోయర్ పరేల్ (వెస్ట్), ముంబయి, మహారాష్ట్ర-400013.
రీజినల్ ఆఫీస్: HDFC బ్యాంక్ లిమిటెడ్, డిపార్ట్‌మెంట్ ఫర్ స్పెషల్ ఆపరేషన్స్, బ్యాంక్ హౌస్, ఇం.నెం. 6-3-246 మరియు 6-3-244/A, 3వ అంతస్తు, రొక్కానా పల్లాడియం, రోడ్ నెం. 1, బంజారాహిల్స్, హైదరాబాద్, తెలంగాణ-500 034.

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3(1)తో చదువబడే SARFAESI చట్టం, 2002లోని సెక్షన్ 13(2) క్రింద డిమాండ్ నోటీస్

HDFC బ్యాంక్ లిమిటెడ్ నుండి వారు పొందిన రుణ సదుపాయం/లు తిరిగి చెల్లించుటలో విఫలమైన మరియు వారి రుణ ఖాతా **27-12-2023**న నిరర్థక ఆస్తి **(NPA)**గా వర్గీకరించబడిన దిగువ తెలిపిన రుణగ్రహీత(లు), హామీదారు(లు) మరియు తనఖాదారులకు ఇందుమూలముగా నోటీసు ఇవ్వడమైనది. సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (సదరు చట్టం) క్రింద **HDFC బ్యాంక్ లిమిటెడ్** అధీకృత అధికారియగు దిగువ సంతకందారు, సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3తో చదువబడే సదరు చట్టంలోని సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకుంటూ, చివరిగా తెలిసిన వారి చిరునామాలకు (సదరు నోటీసు) **29-07-2024**న సదరు చట్టంలోని సెక్షన్ 13(2) క్రింద అధీకృత అధికారి డిమాండ్ నోటీసులు జారీ చేశారు. కానీ, వాటిలో కొన్ని అందజేయబడకుండా తిరిగి వచ్చినవి. అందువలన, వారికి ఈ బహిరంగ ప్రకటన ద్వారా దిగువ తెలిపిన రుణగ్రహీత(లు), హామీదారు(లు) & తనఖాదారులకు తెలియజేయడమైనది.

రుణగ్రహీత/హామీదారు పేరు & చిరునామా/రుణ ఖాతా నెంబర్	డిమాండ్ నోటీసు తేది & NPA తేదీతో మొత్తం
1. M/s. కేటలాగ్ ఐటి సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ (రుణగ్రహీత), సూట్ నెం.216, 2వ అంతస్తు, ప్రజయ్ కార్పొరేట్ హౌస్, చికోటి గార్డెన్స్, ప్రకాష్‌నగర్ మెట్రో స్టేషన్ సమీపాన, హైదరాబాద్, తెలంగాణ–500016, మరియు డి.నెం.403, మెట్రో రెసిడెన్సీ, రాజ్‌భవన్ రోడ్, సోమాజిగూడ, హైదరాబాద్, తెలంగాణ–500082, ఫోన్ నెం.9494609696, ఇమెయిల్: accounts@catalogsolutions.in. **2. శ్రీ లగుమవరపు వెంకట గురు అభిరామ్ (డైరెక్టర్/హామీదారు)**, తండ్రి లగుమవరపు శ్రీనివాస రావు, 4–41/ఎ, శ్రీ వెంకటేశ్వర నిలయం, వికాస్ నగర్, దిల్‌సుఖ్‌నగర్, హైదరాబాద్, తెలంగాణ–500060, ఫోన్ నెం: 9494639696, 9290455555. **3. శ్రీమతి సంజన లగుమవరపు (డైరెక్టర్/హామీదారు)**, ఇం.నెం.16–11–741/సి/ఎ/27, బిందు హాస్పిటల్స్ సమీపాన, శాలివాహన నగర్, దిల్‌సుఖ్‌నగర్, హైదరాబాద్, తెలంగాణ–500036, ఫోన్ నెం: 9290455555.	**డిమాండ్ నోటీసు తేది: 29-07-2024**, డిమాండ్ నోటీసు ప్రకారం బకాయి మొత్తం **రూ. 5,35,52,226.78** **(ఐదు కోట్ల ముప్పై ఐదు లక్షల యాభై రెండు వేల రెండు వందల ఇరవై ఆరు రూపాయల డెబ్బయి ఎనిమిది పైసలు మాత్రమే)** మరియు **30-06-2024** నుండి అనుషంగిక ఖర్చులు, వ్యయాలు, చార్జీలు మొ॥ వాటితో, ప్రస్తుతమున్న బ్యాంక్ గ్యారంటీలలో బకాయిలు కాకుండా, NPA తేదీ: **27-12-2023**

క్ర.సం.	స్థిరాస్తి వివరణ	తనఖాదారు
1	**ఆస్తి–1 (SRO నారపల్లి రిజిస్టర్డ్ సేల్ డీడ్ 2843/2022 ద్వారా కవర్ చేయబడినది):** ఎస్ఆర్ఒ నారపల్లి పరిధి, మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా, ఘట్కేసర్ మండలం, చౌదరిగూడ గ్రామ పంచాయతీ, కొర్రెముల గ్రామం వద్ద గల, సర్వే నెం.754 మరియు 755లో, ఎక.4–31 గుంటలు విస్తీర్ణపు మొత్తం భూమిలో, 24.24 చ.మీటర్లు లేదా 29 చ.గజాలు విస్తీర్ణపు భూమి అవిభాజ్య వాటాతో కార్ పార్కింగ్ మరియు (కామన్ ఏరియాలు కలిపి) ప్లింత్ ఏరియా 910 చ.అ. విస్తీర్ణం, 'వెంకటాద్రి హైట్స్' బ్లాక్–ఇలో ఐదవ అంతస్తులో ఫ్లాట్ నెం.లు521 మరియు 523 యావత్తు, మొత్తం భూమి సరిహద్దులు: ఉత్తరం: 30'వెడల్పు రోడ్, దక్షిణం: పి.ఎన్.రెడ్డి & బ్రదర్స్ భూమి, తూర్పు: సర్వే నెం.864లో భూమి, పడమర: బి.వి.ప్రేమ్ రాజ్ యాదవ్ భూమి, **ఐదవ అంతస్తులో ఫ్లాట్ నెం.521 మరియు 523 సరిహద్దులు:** ఉత్తరం: ఖాళీ, దక్షిణం: మెట్లు మరియు ఖాళీ, తూర్పు: కారిడార్, పడమర: ఖాళీ.	M/s. కేటలాగ్ ఐటి సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్
2	**ఆస్తి–2 (SRO నారపల్లి రిజిస్టర్డ్ సేల్ డీడ్ 2844/2022 ద్వారా కవర్ చేయబడినది):** ఎస్ఆర్ఒ నారపల్లి పరిధి, మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా, ఘట్కేసర్ మండలం, చౌదరిగూడ గ్రామ పంచాయతీ, కొర్రెముల గ్రామం వద్ద గల, సర్వే నెం.754 మరియు 755లో, ఎక.4–31 గుంటలు విస్తీర్ణపు మొత్తం భూమిలో, 24.24 చ.మీటర్లు లేదా 29 చ.గజాలు విస్తీర్ణపు భూమి అవిభాజ్య వాటాతో కార్ పార్కింగ్ మరియు (కామన్ ఏరియాలు కలిపి) ప్లింత్ ఏరియా 910 చ.అ. విస్తీర్ణం, 'వెంకటాద్రి హైట్స్' బ్లాక్–ఇలో మొదటి అంతస్తులో ఫ్లాట్ నెం.లు 121 మరియు 123 యావత్తు, మొత్తం భూమి సరిహద్దులు: ఉత్తరం: 30'వెడల్పు రోడ్, దక్షిణం: పి.ఎన్.రెడ్డి & బ్రదర్స్ భూమి, తూర్పు: సర్వే నెం.864లో భూమి, పడమర: బి.వి.ప్రేమ్ రాజ్ యాదవ్ భూమి, **మొదటి అంతస్తులో ఫ్లాట్ నెం.121 మరియు 123 సరిహద్దులు:** ఉత్తరం: ఖాళీ, దక్షిణం: మెట్లు మరియు ఖాళీ, తూర్పు: కారిడార్, పడమర: ఖాళీ.	M/s. కేటలాగ్ ఐటి సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్
3	**ఆస్తి–3 (SRO నారపల్లి రిజిస్టర్డ్ సేల్ డీడ్ 2845/2022 ద్వారా కవర్ చేయబడినది):** ఎస్ఆర్ఒ నారపల్లి పరిధి, మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా, ఘట్కేసర్ మండలం, చౌదరిగూడ గ్రామ పంచాయతీ, కొర్రెముల గ్రామం వద్ద గల, సర్వే నెం.754 మరియు 755లో, ఎక.4–31 గుంటలు విస్తీర్ణపు మొత్తం భూమిలో, 24.24 చ.మీటర్లు లేదా 29 చ.గజాలు విస్తీర్ణపు భూమి అవిభాజ్య వాటాతో కార్ పార్కింగ్ మరియు (కామన్ ఏరియాలు కలిపి) ప్లింత్ ఏరియా 910 చ.అ. విస్తీర్ణం, 'వెంకటాద్రి హైట్స్' బ్లాక్–ఇలో రెండవ అంతస్తులో ఫ్లాట్ నెం.లు 221 మరియు 223 యావత్తు, మొత్తం భూమి సరిహద్దులు: ఉత్తరం: 30'వెడల్పు రోడ్, దక్షిణం: పి.ఎన్.రెడ్డి & బ్రదర్స్ భూమి, తూర్పు: సర్వే నెం.864లో భూమి, పడమర: బి.వి.ప్రేమ్ రాజ్ యాదవ్ భూమి, **రెండవ అంతస్తులో ఫ్లాట్ నెం.221 మరియు 223 సరిహద్దులు:** ఉత్తరం: ఖాళీ, దక్షిణం: మెట్లు మరియు ఖాళీ, తూర్పు: కారిడార్, పడమర: ఖాళీ.	M/s. కేటలాగ్ ఐటి సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్
4	**ఆస్తి–4 (SRO నారపల్లి రిజిస్టర్డ్ సేల్ డీడ్ 2839/2022 ద్వారా కవర్ చేయబడినది):** ఎస్ఆర్ఒ నారపల్లి పరిధి, మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా, ఘట్కేసర్ మండలం, చౌదరిగూడ గ్రామ పంచాయతీ, కొర్రెముల గ్రామం వద్ద గల, సర్వే నెం.754 మరియు 755లో, ఎక.4–31 గుంటలు విస్తీర్ణపు మొత్తం భూమిలో, 31.76 చ.మీటర్లు లేదా 38 చ.గజాలు విస్తీర్ణపు భూమి అవిభాజ్య వాటాతో కార్ పార్కింగ్ మరియు (కామన్ ఏరియాలు కలిపి) ప్లింత్ ఏరియా 1361 చ.అ. విస్తీర్ణం, 'వెంకటాద్రి హైట్స్' బ్లాక్–ఇలో గ్రౌండ్ ఫ్లోర్‌లో ఫ్లాట్ నెం. జి–4 యావత్తు మొత్తం భూమి సరిహద్దులు: ఉత్తరం: 30'వెడల్పు రోడ్, దక్షిణం: పి.ఎన్.రెడ్డి & బ్రదర్స్ భూమి, తూర్పు: సర్వే నెం.864లో భూమి, పడమర: బి.వి.ప్రేమ్ రాజ్ యాదవ్ భూమి, **గ్రౌండ్ ఫ్లోర్‌లో ఫ్లాట్ నెం. జి–4 సరిహద్దులు:** ఉత్తరం: కారిడార్, దక్షిణం: ఖాళీ, తూర్పు: ఖాళీ, పడమర: కారిడార్.	M/s. కేటలాగ్ ఐటి సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్
5	**ఆస్తి–5 (SRO నారపల్లి రిజిస్టర్డ్ సేల్ డీడ్ 2842/2022 ద్వారా కవర్ చేయబడినది):** ఎస్ఆర్ఒ నారపల్లి పరిధి, మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా, ఘట్కేసర్ మండలం, చౌదరిగూడ గ్రామ పంచాయతీ, కొర్రెముల గ్రామం వద్ద గల, సర్వే నెం.754 మరియు 755లో, ఎక.4–31 గుంటలు విస్తీర్ణపు మొత్తం భూమిలో, 35.11 చ.మీటర్లు లేదా 42 చ.గజాలు విస్తీర్ణపు భూమి అవిభాజ్య వాటాతో కార్ పార్కింగ్ మరియు (కామన్ ఏరియాలు కలిపి) ప్లింత్ ఏరియా 1516 చ.అ. విస్తీర్ణం, 'వెంకటాద్రి హైట్స్' బ్లాక్–ఇలో మూడవ అంతస్తులో ఫ్లాట్ నెం.లు 305 యావత్తు, మొత్తం భూమి సరిహద్దులు: ఉత్తరం: 30'వెడల్పు రోడ్, దక్షిణం: పి.ఎన్.రెడ్డి & బ్రదర్స్ భూమి, తూర్పు: సర్వే నెం.864లో భూమి, పడమర: బి.వి.ప్రేమ్ రాజ్ యాదవ్ భూమి, **మూడవ అంతస్తులో ఫ్లాట్ నెం. 305 సరిహద్దులు: ఉత్తరం:** ఖాళీ, **దక్షిణం:** మెట్లు మరియు ఖాళీ, **తూర్పు:** కారిడార్, **పడమర:** ఖాళీ.	M/s. కేటలాగ్ ఐటి సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్
6	**ఆస్తి–6 (SRO నారపల్లి రిజిస్టర్డ్ సేల్ డీడ్ 10410/2022 ద్వారా కవర్ చేయబడినది):** ఎస్ఆర్ఒ నారపల్లి పరిధి, మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా, ఘట్కేసర్ మండలం, చౌదరిగూడ గ్రామ పంచాయతీ, కొర్రెముల గ్రామం వద్ద గల, సర్వే నెం.754 మరియు 755లో, ఎక.4–31 గుంటలు విస్తీర్ణపు మొత్తం భూమిలో, 31.76 చ.మీటర్లు లేదా 38 చ.గజాలు విస్తీర్ణపు భూమి అవిభాజ్య వాటాతో కార్ పార్కింగ్ మరియు (కామన్ ఏరియాలు కలిపి) ప్లింత్ ఏరియా 1476 చ.అ. విస్తీర్ణం, 'వెంకటాద్రి హైట్స్' బ్లాక్–ఇలో నాలుగవ అంతస్తులో ఫ్లాట్ నెం.లు 412 యావత్తు, మొత్తం భూమి సరిహద్దులు: ఉత్తరం: 30'వెడల్పు రోడ్, దక్షిణం: పి.ఎన్.రెడ్డి & బ్రదర్స్ భూమి, తూర్పు: సర్వే నెం.864లో భూమి, పడమర: బి.వి.ప్రేమ్ రాజ్ యాదవ్ భూమి, **నాలుగవ అంతస్తులో ఫ్లాట్ నెం. 412 సరిహద్దులు: ఉత్తరం:** మెట్లు మరియు ఖాళీ, **దక్షిణం:** ఖాళీ, **తూర్పు:** కారిడార్ మరియు ఖాళీ, **పడమర:** ఖాళీ.	M/s. కేటలాగ్ ఐటి సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్
7	**ఆస్తి–7 (SRO నారపల్లి రిజిస్టర్డ్ సేల్ డీడ్ 2440/2022 ద్వారా కవర్ చేయబడినది):** ఎస్ఆర్ఒ నారపల్లి పరిధి, మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా, ఘట్కేసర్ మండలం, చౌదరిగూడ గ్రామ పంచాయతీ, కొర్రెముల గ్రామం వద్ద గల, సర్వే నెం.754 మరియు 755లో, ఎక.4–31 గుంటలు విస్తీర్ణపు మొత్తం భూమిలో, 24.24 చ.మీటర్లు లేదా 29 చ.గజాలు విస్తీర్ణపు భూమి అవిభాజ్య వాటాతో కార్ పార్కింగ్ మరియు (కామన్ ఏరియాలు కలిపి) ప్లింత్ ఏరియా 910 చ.అ. విస్తీర్ణం, 'వెంకటాద్రి హైట్స్' బ్లాక్–ఇలో నాలుగవ అంతస్తులో ఫ్లాట్ నెం.లు 421 మరియు 423 యావత్తు, మొత్తం భూమి సరిహద్దులు: ఉత్తరం: 30'వెడల్పు రోడ్, దక్షిణం: పి.ఎన్.రెడ్డి & బ్రదర్స్ భూమి, తూర్పు: సర్వే నెం.864లో భూమి, పడమర: బి.వి.ప్రేమ్ రాజ్ యాదవ్ భూమి, **నాలుగవ అంతస్తులో ఫ్లాట్ నెం. 421 మరియు 423 సరిహద్దులు: ఉత్తరం:** ఖాళీ, **దక్షిణం:** మెట్లు మరియు ఖాళీ, **తూర్పు:** కారిడార్, **పడమర:** ఖాళీ.	M/s. కేటలాగ్ ఐటి సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్
8	**ఆస్తి–8 (SRO నారపల్లి రిజిస్టర్డ్ సేల్ డీడ్ 2439/2022 ద్వారా కవర్ చేయబడినది):** ఎస్ఆర్ఒ నారపల్లి పరిధి, మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా, ఘట్కేసర్ మండలం, చౌదరిగూడ గ్రామ పంచాయతీ, కొర్రెముల గ్రామం వద్ద గల, సర్వే నెం.754 మరియు 755లో, ఎక.4–31 గుంటలు విస్తీర్ణపు మొత్తం భూమిలో, 24.24 చ.మీటర్లు లేదా 29 చ.గజాలు విస్తీర్ణపు భూమి అవిభాజ్య వాటాతో కార్ పార్కింగ్ మరియు (కామన్ ఏరియాలు కలిపి) ప్లింత్ ఏరియా 910 చ.అ. విస్తీర్ణం, 'వెంకటాద్రి హైట్స్' బ్లాక్–ఇలో మూడవ అంతస్తులో ఫ్లాట్ నెం.లు 321 మరియు 323 యావత్తు, మొత్తం భూమి సరిహద్దులు: ఉత్తరం: 30'వెడల్పు రోడ్, దక్షిణం: పి.ఎన్.రెడ్డి & బ్రదర్స్ భూమి, తూర్పు: సర్వే నెం.864లో భూమి, పడమర: బి.వి.ప్రేమ్ రాజ్ యాదవ్ భూమి, **మూడవ అంతస్తులో ఫ్లాట్ నెం. 321 మరియు 323 సరిహద్దులు: ఉత్తరం:** ఖాళీ, **దక్షిణం:** మెట్లు మరియు ఖాళీ, **తూర్పు:** కారిడార్, **పడమర:** ఖాళీ.	M/s. కేటలాగ్ ఐటి సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్

ఈ ప్రకటన ప్రచురణ తేదీ నుండి 60 రోజులలోగా బకాయి మొత్తాన్ని చెల్లించవలసిందిగా పైన తెలిపిన రుణగ్రహీత, హామీదారు(లు) & తనఖాదారు(ల)ను కోరడమైనది, లేనియెడల SARFAESI చట్టం, 2002లోని సెక్షన్ 13(4) క్రింద 60 రోజుల తరువాత తదుపరి చర్య తీసుకోబడును.
సెక్యూరిటీలను విడిపించుకొనుటకు లభించే సమయానికి సంబంధించి సదరు చట్టంలోని సెక్షన్ 13లో సబ్–సెక్షన్ 8లోని నిబంధనలను గమనించాల్సిందిగా రుణగ్రహీత(లు), హామీదారు(లు) & తనఖాదారు(లు)ను కోరడమైనది.

తేది: 13-08-2024 **సం/– అధీకృత అధికారి**
ప్రదేశం: హైదరాబాద్ **HDFC బ్యాంక్ లిమిటెడ్**

ఉపాధ్యాయుడిని హత్య చేసిన నిందితుడి అరెస్ట్

వెంగళరావునగర్, ఆగస్టు 12: ఉపా ధ్యాయుడిని హత్య చేసిన కేసులో ఎస్ఆర్ నగర్ పోలీసులు సోమవారం నిందితు డిని అరెస్టు చేశారు. ఇన్‌స్పెక్టర్ శ్రీనాథ్‌రెడ్డి, టాస్క్‌ఫోర్స్ ఇన్‌స్పెక్టర్ జంగయ్యతో కలిసి ఏసీపీ వెంకటరమణ కేసు వివరాలను వెల్లడించారు. గత నెల 27న రాత్రి ఎస్ఆ ర్‌నగర్‌లోని ఓ బాయిస్ హాస్టల్‌లో ఉంటూ.. స్థానికంగా ఉన్న ఓ ప్రైవేటు పాఠశాలలో ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న కర్నూలు జిల్లా ఆల మూరుకు చెందిన వెంకటరమణ(38) హత్యకు గురైన విషయం తెలిసిందే. అదే హాస్టల్‌లో కె.గణేశ్ అలియాస్ గని(27) ఉంటున్నాడు. వీరితో పాటు ఆ గదిలో అజయ్, అరుణ్, కేశవ్‌సింగ్ కూడా ఉంటున్నారు. ప్రతిరోజు మద్యం తాగి వచ్చే గణేశ్ గొడవ చేశాడు. వెంకటరమణ అతడిని మందలిం చాడు. దీంతో వెంకటరమణను హత్య చేయాలని పథకం వేసిన గణేశ్.. ఓ బటన్ చాకును సనత్‌నగ ర్‌లో కొనుగోలు చేశాడు. 27వ తేదీ రాత్రి కూడా మరో మిత్రుడితో కలిసి గణేశ్ మద్యం తాగి గదికి వచ్చాడు. రోజు మాదిరిగానే గొడవ చేస్తుండ టంతో వెంకటరమణ వారించాడు. వీరిద్దరి మధ్య గొడవ పెరగడంతో తన వద్ద ఉన్న కత్తితో వెంకట రమణపై దాడి చేయడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు గాలింపు చర్యలు చేపట్టారు. బాలానగర్ వై జంక్షన్ వద్ద సోమవారం గణేశ్‌ను అరెస్టు చేసి, రిమాం డ్‌కు తరలించారు.

ట్రేడింగ్ పేరుతో వల..

రూ.11 లక్షలు టోకరా వేసిన సైబర్ ఛీటర్స్

సిటీబ్యూరో, ఆగస్టు 12 (నమస్తే తెలంగాణ): మేం చెప్పినట్లు ట్రేడింగ్ చేస్తే మీకు తక్కువ కాలం లోనే ఎక్కువ లాభాలు వస్తాయంటూ నమ్మించి.. రెండు ఘటనల్లో సైబర్‌నేరగాళ్లు రూ. 11 లక్షలు కాజేశారు. వాట్సాప్ ఎఫ్ 20 ఫిడిలిటీ స్టాక్ ఇన్వెస్ట్‌మెంట్ గైడ్ పేరుతో వచ్చిన మెసేజ్‌కు బాధితులు ఆకర్షితులయ్యారు. ఒక్కొక్కరికి ఒక్కో పేరుతో నిందితులు వాట్సాప్ గ్రూప్ తయారు చేసి ఆకర్షిం చారు. ఇందులో తమ సొంత వెబ్‌సైట్‌లోనే ట్రేడింగ్ చేయిస్తూ.. తొలుత తక్కువ మొత్తంలో పెట్టుబ డులు పెట్టించి.. లాభాలు చూపించారు. ఆ తర్వాత బాధితులకు నమ్మకం కుదిరినట్టు నిర్ధారణ కాగానే.. సైబర్‌నేరగాళ్లు అక్కడి నుంచి తమ గేమ్ ప్లాన్‌ను మొదలుపెట్టారు. స్టాక్స్‌లో పెట్టుబడులు పెట్టిస్తూ.. లాభాలొచ్చాయంటూ స్క్రీన్‌పై చూపిస్తుంటారు. బాధితులు ఆ నగదు డ్రా చేసుకునేందుకు ప్రయత్నిస్తే.. ఆ డబ్బు డ్రా చేసుకునేందుకు అవకాశం కల్పించలేదు. ఈ విధంగా.. ఒక ఘటనలో రూ. 6 లక్షలు, మరో ఘటనలో రూ. 5 లక్షలు సైబర్‌నేరగాళ్లు కొట్టేశారు. బాధితుల ఫిర్యాదు మేరకు సైబర్‌క్రైమ్ పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు.

వేర్వేరు ప్రాంతాల్లో నలుగురు ఆత్మహత్య

ఉప్పల్: నగరంలోని వేర్వేరు ప్రాంతాల్లో నలుగురు బలవన్మరణం చెందారు. వీరిలో ఉప్పల్ పరి ధిలో సోమవారం ఇద్దరు ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డారు. ఇన్‌స్పెక్టర్ ఎలక్షన్‌రెడ్డి కథనం ప్రకారం.. చిలుకానగర్‌కు చెందిన లక్షిత్ (18) విద్యార్థి. ఇంట్లోని షట్టర్‌కు చీరతో ఉరేసుకొని ఆత్య హత్యకు పాల్పడ్డాడు. అదేవిధంగా.. రామంతాపూర్ శారదానగర్‌కు చెందిన కిరణ్‌కుమార్(28) పాల వ్యాపారి. శారదానగర్‌లోని మిల్క్ షాపులో కరెంటు వైరుతో ఫ్యాన్‌కు ఉరేసుకున్నాడు. ఆర్థిక ఇబ్బందులతో ఆత్మహత్యకు పాల్పడినట్లు గుర్తించారు. కేసులు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

వేధింపులు తట్టుకోలేక..

మియాపూర్: తనతో పాటే పనిచేసే తోటి సిబ్బంది వేధింపులు తట్టుకోలేక ఓ యువతి ఆత్మహత్యకు పాల్పడింది. ఈ ఘటనలో మియాపూర్ పోలీసులు నలుగురు నిందితులను అరెస్ట్ చేసి, రిమాండ్‌కు తరలించారు. ఇన్‌స్పెక్టర్ దుర్గారామలింగ ప్రసాద్ మంగళవారం తెలిపిన వివరాల ప్రకారం.. ఒడిశాకు చెందిన గీతాంజలి బారిక్ (21) గడిచిన మూడేండ్లుగా మియాపూర్‌లోని కోరుకొండ కోచింగ్ సెంట ర్‌లో సెక్యూరిటీ గార్డుగా పని చేస్తున్నది. అదే సంస్థలో జార్ఖండ్‌కు చెందిన ఆశీష్‌కుమార్ మాండల్ (21), గౌతం కుమార్ మాండల్ (21), శంకర్ ఠాకూర్(21), మిథున్ కుమార్ మాండల్(30) కూడా మూడేండ్లుగా సెక్యూరిటీ గార్డులుగా పని చేస్తున్నారు. గీతాంజలి కొంత చనువుగా ఉంటుండటాన్ని అదునుగా తీసుకున్న వారు.. ఆమెపై శారీరకంగా వేధింపులకు పాల్పడ్డారు. గత శుక్రవారం వారి వేధిం పులు తీవ్రం కావడంతో ఆమె తాను పని చేస్తున్న కోచింగ్ సెంటర్ నాలుగో అంతస్తులోకి వెళ్లి ఉరేసు కుని ఆత్మహత్య చేసుకున్నది. మృతురాలి తల్లి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. గీతాంజలిపై వేధింపులకు పాల్పడటంతో పాటు ఆమె మృతికి కారణమైన ఆశీష్‌కుమార్, గౌతంకుమార్, శంకర్ ఠాగూర్, మిథున్‌కుమార్‌ను సోమవారం అరెస్ట్ చేసినట్లు ఇన్‌స్పెక్టర్ తెలిపారు.

ఆర్థిక ఇబ్బందులతో..

మన్సూరాబాద్: ఆర్థిక ఇబ్బందులతో ఓ వ్యక్తి ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈ ఘటన ఎల్బీనగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. ఎస్సై మల్లయ్య కథనం ప్రకారం.. ఎల్బీనగర్ పరి ధిలోని ఎన్టీఆర్‌నగర్‌లో ఎండీ అజీమ్ (45) తన భార్య ఫాతిమా సుల్తానాతో కలిసి ఉంటున్నాడు. వీరికి ముగ్గురు కూతుళ్లు, ఒక కుమారుడు ఉన్నాడు. కొంత కాలం కిందట పెద్ద కూతురు వివాహ మైంది. బేకరీలో పని చేసే అజీమ్ కొంత కాలంగా పనికి వెళ్లకుండా ఇంటి వద్దనే ఉంటున్నాడు. భార్య ఫాతిమా సుల్తానా ఇండ్లలో పనిచేయగా వచ్చిన డబ్బుతో కుటుంబాన్ని పోషించడం కష్టంగా మారింది. రోజు రోజుకు ఆర్థిక ఇబ్బందులు పెరగడంతో భార్యాభర్తల మధ్య గొడవలు మొదలయ్యాయి. రోజు మాదిరిగానే సోమవారం ఉదయం 9 గంటలకు పనుల కోసం ఫాతిమా సుల్తానా బయటకు వెళ్లి.. తిరిగి మధ్యాహ్నం 12 గంటలకు ఇంటికి వచ్చింది. బెడ్‌రూమ్ డోర్‌ను ఓపెన్ చేసేందుకు ఆమె ప్రయ త్నించగా.. లోపలి నుంచి గడియ పెట్టి ఉంది. బలవంతంగా డోర్ ఓపెన్ చేసి చూడగా.. అజీమ్ చీరతో సీలింగ్ ఫ్యాన్‌కు ఉరేసుకుని మృతి చెందాడు. ఫాతిమా సుల్తానా ఫిర్యాదు మేరకు ఎల్బీనగర్ పోలీ సులు కేసు నమోదు చేసుకున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా దవాఖానకు తరలించారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

ASTROLOGY

★Know Urs Past, Present, Future/Studies/Job in Aboroad Place, Political Life, Legal Matters, Marriage Time, Health, Simple Remedies, Gem Stones Warranty. Contact: G.Ravi - 9885498275. NT-336658

BUSINESS OFFER

★మంచి రన్నింగ్‌లో ఉన్న Biscuits Chikki హోల్‌సేల్ బిజినెస్ చేయడానికి Investment Partner కావలెను. 8106734546. NT-331717

PACKERS & MOVERS

★Sri Sai Packers & Movers Local and all over India, Resonable Price. Head Office Nacharam: 27176927, Ameerpet: 9866379391, DSNR: 9666993927, KKP: 9949513929, MP: 9848263927, ECIL: 9666983927. NT-325893

GOLD FINANCE

★మీ బంగారం బ్యాంకుల్లోగానీ, మార్వాడీ షాప్స్, ఏ ఇతర ఫైనాన్స్‌లలో ఉన్నా, మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. Ph: 9100329739. NT-325884

CHITS

★కపిల్ చిట్స్ (Since 44 Years)లో 10, 25 లక్షలు, 30 లక్షలు, 50 లక్షలు & 1 కోటి రూపాయల చిట్స్ కలవు. Vacant చిట్స్ కలవు. సంప్ర: 8464919899. NT-326042

TOURS & TRAVELS

★మహాదేవ టూర్స్: 20/07 - చార్‌ధాం 14 క్షేత్రాలు రూ. 30 వేలు; 02/09 – కార్తీకంలో కాశీ 14 క్షేత్రాలు స్లీపర్ బస్ యాత్ర రూ. 25 వేలు; 25/09 – రామేశ్వరం 22 క్షేత్రాలు రూ. 18,500/–. Ph: 9908844377. NT-332607

OLD AGE HOME



★వృద్ధులు, Rtd. ఎంప్లాయీస్ విలాసవంతమైన గదులు, లిఫ్ట్, మేడిపల్లి, 24/7 మెడికల్ సర్వీస్. ఉప్పల్ మరియు ECIL–కీసర రోడ్, చీర్యాల్ 'X' రోడ్, భోజన వసతితో. ఫోన్: 7981467036, 9391039990, 9515474083. NT-331709

PLOT FOR SALE



★క్లియర్ టైటిల్ కలిగిన HMDA & DTCP & RERA అప్రూవ్డ్ కలిగిన ప్లాట్స్ & రిసార్ట్ ప్లాట్స్ కొనుగోలు కస్టమర్స్ గారికి ఇదే మా ఆహ్వానం. 7981217883. NT-339538

★75 ఎకరాల గ్రేటర్ కమ్యూనిటీ బిగ్ వెంచర్ నియర్ ఆలేరు యాదాద్రి, రిసార్ట్స్, కాటేజెస్, క్లబ్‌హౌస్, స్విమ్మింగ్‌పూల్, ఎమినిటీస్ ఫ్రీ. Per Sq.yd. 5,000/–మాత్రమే. సంప్ర: 6304274859. NT-339543

PLOT FOR SALE

★కొండమడుగు నాగినేనిపల్లి విలేజ్ ఎయిమ్స్ నుండి 5 మినిట్స్ జర్నీలో 100 ఫీట్ రోడ్‌కి ఫార్మ్‌ల్యాండ్ & కాటేజెస్ per మంత్ 8 వేలు రెంటల్ ఇన్‌కమ్. 121 Sq.yds., 242 Sq. yds. (మార్కెటింగ్ పర్సన్స్ కావలెను) సంప్రదించండి: 8106173322, 8367482483. NT-339539

★శ్రావణ మాసంలో కొమురవెల్లి చేర్యాలకు దగ్గరలో & గంధమలలో తక్కువ ధరలో గుంట భూమి రిజిస్ట్రేషన్ చేసుకోండి, తులం బంగారపు ఆభరణం బహుమతిగా తీసుకోండి. సంప్ర: 8919302962 / 7702925337. NT-339544

★కరీంనగర్ హైవే ఫేస్ ఫేసింగ్‌కి DTCP ఓపెన్ ప్లాట్స్ బెంగళూర్ హైవేకి అతి దగ్గరలో అతి తక్కువ ధరలకే ప్లాట్స్ అమ్మబడును, బ్యాంకు లోన్ Available, Ph: 8885731233, 9948033142. NT-326216

★కేవలం 9,999/- రూ. EMIతో ప్లాట్లు మీ సొంతం చేసుకోండి. ప్రతినెల 10 ప్లాట్లు 10 కస్టమర్స్‌కి బహుమతిగా ఇవ్వబడును. స్విమ్మింగ్‌పూల్, చిల్డ్రన్స్ పార్క్, ఫ్రీ రిసార్ట్. ఫోన్: 9128245456. NT-325789

★మహేశ్వరంలో ప్లాట్లు..., నేడు తక్కువ ధరలో..., రేపు కోట్లలో... మరో న్యూయార్క్, ఫోర్త్ సిటీ, 100–250–300 గజాల ప్లాట్లు. Cont: 8008091512. NT-332621

REAL ESTATE

★శ్రీనివాస కన్‌స్ట్రక్షన్: నాణ్యమైన మెటీరియల్, అతి తక్కువ ధరలో (1,699- Sq.ft. నుండి ప్రారంభం)తో మీ ఇల్లు కట్టి ఇవ్వబడును. 9346520118. NT-331710

WANTED

★డ్రైవర్ అవసరం! హైదరాబాద్‌లో ఎవరెస్ట్ ఫ్లీట్ CNG కార్ డ్రైవ్ చేయండి మరియు నెలకు Rs. 25,000* సంపాదించండి!! +91 9324912075 కి కాల్ చేయండి. NT-075

CHANGE OF NAME

★I, LAKSHMI AERRA, W/o. Ganesh Aerra, R/o. H.No. 2-3-823/1, Road No. 7, Sri Ganesh Nagar Colony, Nagole, Rachakonda-Ranga Reddy Dist., Telangana-500 068. I Changed My Name from LEPAKSHI KOLLU to LAKSHMI AERRA for all future purposes. NT-332580

★I, VINAYA SREE P, Daughter of Ram Babu, HIG 19, Kukatpally, Telangana-500 072. Changed My Name to Old Name, VINAYA SREE P PATNALA NAGA VINAYA SRILAKSHMI. NT-331662

★I, SANJAY, S/o. Srikantrao Mahagaonkar. Changed My Name as SANJAY MAHAGAONKAR, S/o. Srikantrao Mahagaonkar, Plot No. 138, Lakshmi Sai Meadow, Beeramguda-502 032. NT-331719

★I, SANDUGARI SRAVANTHI, W/o. Kesireddy Venkat Reddy, R/o. H.No. 4-41-544/1, Papireddy Nagar, Jagathgirigutta, Kukatpally, Balanagar, Hyd-500 037. Changed My Name as KESIREDDY SRAVANTHI REDDY. NT-331721

★I, VANAKURI AVINASH REDDY, S/o. Vanakuri Surender Reddy, R/o. H.No. 12-13-521/2, Nagarjuna Nagar, Tarnaka, Secunderabad, Hyderabad-17, have Changed My Wife Name from SAI SUMALIKA SREE VANAKURI to SAI SUMALIKA SRI GODHA. NT-98175

CHANGE OF NAME

★I, NARAKOLU PRABHAKAR REDDY, R/o. 1-179/16, Nandan Paradise, Chaitanya Nagar Colony, Patancheru, Sangareddy, TS-502 319. Hence, Changed My Name as NARKUL PRABHAKAR REDDY. NT-326221

★I, NARAKOLU BALRAMREDDY, R/o. 1-179/16 Nandan Paradise, Chaitanya Nagar Colony, Patancheru, Sangareddy, TS-502 319, Hence, Changed My Name as NARKUL BALRAM REDDY. NT-326221

★I, NARAKOLU SHARADAREDDY, R/o. 1-179/16 Nandan Paradise, Chaitanya Nagar Colony, Patancheru, Sangareddy, TS-502 319. Hence, Changed My Name as NARKUL SHARADA REDDY. NT-326222

★I, NARAKOLU SUGUNAREDDY, R/o. 1-179/16, Nandan Paradise, Chaitanya Nagar Colony, Patancheru, Sanga Reddy, T.S. 502319, Hence Changed My Name as NARKUL SUGUNA REDDY. NT-326222

LOST

★I, BANDARU RAVI KUMAR, S/o. B.Venkateswara Rao, R/o. H.No. MIG II, 141, 9th Phase, KPHB Clny., Hyd., have Lost My Original Sale Deed No. 2189/2008 while travelling from KPHB Clny. to JNTU. If found anyone, Cal: 9885044958. NT-331718

★I, BANDARU RAVI KUMAR, S/o. B.Venkateswara Rao, R/o. H.No. MIG II, 141, 9th Phase, KPHB Clny., Hyd., have Lost My Original Sale Deed No. 2188/2008 while travelling from KPHB Clny. to JNTU. If found anyone, Cal: 9885044958. NT-331718

★I, GOLLAPALLY KAMALAMMA, W/o. Venkataiah Gollapally, Present Address: R/o: 3-69 Peddavedu Shabad, Peddavedu, Ranga Reddy 102, TS, while I was travelling in the limits of PS Narsingi Lost My Bag, it containing My own Agriculture Land Original Pattadar Passbook vide No. T05220100076. If found, pls. Cont. Me: 9966049465. NT-332622

★I, PALADI LAXMI KALA, D/o. Paladi Krishna, R/o. 2-7, Shambhavi Parameshwari Apartment, Bhavani Nagar-2, Malkajgiri, Medchal-Malkajgiri District, Hyderabad-47. Lost My Original Passport bearing No. Z2762067 while travelling. If found, please Cont: 7331131438. NT-326223

★I, GUVVALA POCHAMMA, W/o. G.Yadaiah, R/o. H.No. 3-7-75/1, Sainagar Colony, Mansoorabad, L.B.Nagar, R.R.Dist., T.S-500 074. I have Lost My Original Document Registered Agreement of Sale cum General Power of Attorney vide Document No. 1383/2020, which was executed by GUVVALA SHIVA YADAV, S/o. Late G.Yadaiah while shifting My house on 23-03-2024. If anybody found, please Contact: Cell No. 8522827476. NT-332581

★I, ADDEPALLI VENKATA SANDEEP, S/o. Addepalli Sudhakar. I have Lost My Indian Passport No: S1955546. If anyone found, please Call: 9959625532. NT-336664

4 లైన్లకు రూ.400/- (5% GST అదనం) ప్రతి అదనపు లైనుకు రూ.75/-
Cell: 9848077857

దిల్‌సుఖ్‌నగర్ : 9182777805	ఎల్.బి.నగర్, వనస్థలిపురం : 9182777209	అమీర్‌పేట్, మెహిదీపట్నం : 9182777126
మల్కాజిగిరి, E.C.I.L : 9182777125	ఉప్పల్, తార్నాక : 9182777806	బి.ఎన్.రెడ్డి నగర్, సంతోష్‌నగర్ : 9182777204
		కూకట్‌పల్లి, బాలానగర్ : 9182777205

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకో వలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.